ప్రజాశక్తి

మంగళవారం 12 ఆగస్టు 2025

5

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



దశలవారీగా పాఠశాలలు అభివృద్ధి

మంత్రి పొంగూరు నారాయణ

నెల్లూరు కార్పొరేషన్ : వచ్చే జూన్ నాటికి దశలవారీగా 13 ఉన్నత పాఠశాలలను అభివృద్ధి చేస్తామని మంత్రి నారాయణ తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పి 4 ద్వారా నగరంలోని 54 పాఠశాలల అభివృద్ధికి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. సోమవారం ఆయన మూలాపేట ఏనుగు సుందర రామిరెడ్డి నగరపాలక ఉన్నత పాఠశాల ,జెండావీధిలోని పెండ్యాల నారాయణమ్మ నగరపాలక బాలికోన్నత పాఠశాల ,సంతపేటలోని ప్రభుత్వ ఆదర్శ ఉన్నత పాఠశాల ,రంగనాయకుల పేటలోని పిఎంఆర్ నగరపాలక ఉన్నత పాటశాల,జాకీర్ హుస్సేన్ నగర్ లోని నగరపాలక ఉన్నత పాఠశాల,శెట్టిగుంటలోని యడ్లపల్లి వెంకటేశ్వర్లు నగరపాలక ఉన్నత పాఠశాల ,నవాపేటలోని బీవీఎస్ నగరపాలక బాలికల ఉన్నత పాఠశాలలను పరిశీలించారు. నుడాచైర్మన్ శ్రీనివాసులు రెడ్డి శ్రీమతి ఒక స్కూలు దత్తత తీసుకోవడానికి ముందుకు వచ్చారని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో కమిషనర్ నందన్, జిల్లా విద్యాశాఖ అధికారి బాలాజీ రావు ఉన్నారు.

పాఠశాలలో పరిశీలిస్తున్న మంత్రి

ఉచిత బస్సుకు సర్వం సిద్ధం..!

రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ అమల్లో కీలకమైన మహిళలకు ఉచిత ఆర్‌టిసి బస్సు పథకానికి శ్రీకారం చుట్టుంది. ఇందుకు సంబంధించి విధివిధానాలను రూపొదించింది. ఆ మేరకు జిఒ ఆర్‌టి నెం. 2196 విడుదల చేసింది. రవాణా శాఖా ప్రిన్సిపల్ సెక్రటరీ క్రాంతిలాల్ దండే సోమవారం విడుదల చేశారు. ఈనెల 15న స్వాతంత్య్ర దినోవత్సవం నుంచి అమలు చేయడానికి ఆర్‌టిసి అధికారులు సంసిద్ధమయ్యారు. పల్లె వెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ అర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, ఎక్స్‌ప్రెస్ సర్వీసులకు అనుమతించనున్నారు. ఇది రాష్ట్ర సరిహద్దుల వరకు మాత్రమే అమలు చేయనున్నారు. ప్రయాణ సమయంలో మహిళలకు జిరో టికెట్ ఇస్తారు. అందుకు అయ్యే ఖర్చు ఎపిఎస్‌ఆర్‌టిసికి ప్రభుత్వం చెల్లిస్తుంది. ఇప్పటికే వివిధ రాయితీల క్రింద ప్రభుత్వం ఆర్‌టిసికి చెల్లించాల్సిన బకాయిలు భారీగా ఉన్నట్లు తెలుస్తోంది.

- 15 నుంచి అమలు
- 454 బస్సుల్లోనే అనుమతి
- ప్రభుత్వం జిఒ విడుదల

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్ధానాలను అమలు చేయడానికి ఒక్కో అడుగు ముందు కేస్తుంది. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా రాష్ట్రంలోని మహిళలకు ఉచిత బస్సు సదుపాయం కల్పించాల్సి ఉంటుంది. ఇప్పటికే ఏడాది దాటిపోయిన తర్వాత ఈనెల 15న స్వాతంత్ర దినోవత్సం అమలు చేయడానికి సర్వం సిద్ధం చేసింది. ఇప్పటికే ఆర్‌టిసి అధికారులకు ఇందుకు సంబంధించిన విధివిధానాలు పంపింది. అందుకు సంబంధించి సోమవారం రవాణా శాఖా ప్రిన్సిపల్ సెక్రటరీ జిఒ విడుదల చేశారు. అందులో భాగంగా జిల్లాలోని నెల్లూరు డిపో1, నెల్లూరు డిపో 2, కావలి, ఆత్మకూరు, కందుకూరు, కావలి, ఉదయగిరి, డిపోల పరిధిలో మొత్తం 642 బస్సులు నడుస్తున్నాయి. ఇందులో పల్లె వెలుగు బస్సులు 341, అల్ట్రా పల్లెవెలుగు 31, ఎక్స్‌ప్రెస్ 82 బస్సులు నడుస్తున్నాయి. వీటిల్లో మహిళలు ఉచితంగా ప్రయాణం చేయవచ్చు. రాష్ట్ర సరిహద్దుల వరకు మాత్రమే దీనిని అనుమతిస్తారు.మహిళలకు జిరో టికెట్‌ను కండక్టర్ ఇస్తారు. ఎంత మంది ప్రయాణం చేస్తున్నారు. లెక్కలు తేలుతాయి. అనంతరం ప్రభుత్వం ఆర్‌టిసికి మహిళలు తిరిగిన దానికి నగదు చెల్లిస్తుంది. ఇప్పటికే జర్నలిస్టులు, స్వాతంత్ర్య సమరయోధులు, వికలాంగులు, ఇలా అనేక మంది రాయితీలతో ఆర్‌టిసి బస్సు ప్రయాణ సదుపాయం కల్పిస్తోంది. ఇందుకు సంబంధించి ప్రభుత్వం కోట్లాది రూపాయిలు ఆర్‌టిసికి బకాయిలు చెల్లించాల్సి ఉంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడానికి ప్రభుత్వం ఈ పథకం ప్రవేశపెట్టింది. ఈ వాహనాలు ఉన్నప్పటికీ గ్రామీణ ప్రాంతాలకు మహిళలు ఎక్కువ మంది ఆటోల్లో వెళుతున్నారు. సమయానికి బస్సులు అందుబాటులో లేకపోవడంతో, నిత్యం అందుబాటులో ఉండే ఆటోలను ఉపయోగిస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయం పట్ల ఆటో కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పథకం ఎంత వరకు, అమలు జరుగుతుందో చూడాలి.

ఈ బస్సుల్లో ఉచితం లేదు..!

ప్రభుత్వం ఎక్కువ రోజులు కసరత్తు చేసి ఉచిత బస్సు పథకం ప్రవేశపెట్టారు. ఇందుకు సంబంధించి నాన్-స్టాప్ సీర్వీసులు, ఇంటర్ స్టేట్ బసుల్లో ఉచిత ప్రయాణం కుదరదు. తిరుపతి- నెల్లూరు, గూడూరు- నెల్లూరు, కావలి- నెల్లూరు, కావలి- కందుకూరు ఇలా అనేక ప్రాంతాలకు నాన్‌స్టాఫ్ సర్వీసులు నడుపుతు న్నారు. ఇందులో ఉచిత ప్రయాణానికి అవకాశం లేదు. ప్రభుత్వం ప్రకటించిన బస్సుల్లో కేవలం రాష్ట్ర సరిహద్దుల వరకే ఉచితం వర్తిస్తుంది. కాంట్రాక్ట్ క్యారేజ్, చార్టర్ట్ ప్యాకేజ్ టూర్లు చెల్లవు. కొందరు మహిళలందరూ కలిసి టూర్ వేసుకుంటారు. విహార యాత్రలు, వివాహాలు, పుణ్య క్షేత్రాలకు కలిసి వెళుతుంటారు. ఇలాంటి వాటికి ఉచితం వర్తించదు. సప్తగిరి ఎక్స్‌ప్రెస్, ఆల్ట్రా డీలక్స్, సూపర్ లగ్జరీ, స్లార్ లెనర్, అన్ని ఎసి బస్సుల్లో ఉచితం వర్తించదు. ఉచితం అమలు జరిగిన తర్వాత ఈ పథకం ఎలా సాగుతుందో తెలుస్తోంది.

లోకసభలో మాట్లాడుతున్న ఎంపి వేమిరెడ్డి

ఇంటర్న్‌షిప్ పథకం అమలు స్థితి ఏమిటి..?

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి

దేశంలో ప్రధాన మంత్రి ఇంటర్న్‌షిప్ స్కీమ్ అమలు స్థితి తెలియజేయాలని ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కోరారు. ఈ మేరకు లోకసభలో పథకం అమలుపై పలు ప్రశ్నలు వేశారు. టాప్ 500 కంటే ఎక్కువ కంపెనీలు ఈ పథకంలో పాల్గొనడానికి ఆసక్తి చూపుతున్నాయనేది నిజమేనా అని ఆరా తీశారు. ఇందులో ఏమైనా సవరణలు ఉంటే తెలపాలన్నారు. ఎంపి ప్రశ్నలకు కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, రోడ్డు రవాణా , హైవేల మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి హర్ష్ మల్హోత్రా లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు

స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలి

సబ్‌స్టేషన్ ఎదుట సిపిఎం ధర్నా

ప్రజాశక్తి-నెల్లూరు

విద్యుత్ స్మార్ట్ మీటర్స్ రద్దు చేయాలని, విద్యుత్ సర్దుబాటు ఛార్జీలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ నగర్ సబ్ స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించారు. సోమవారం సిపిఎం 36వ డివిజన్ శాఖ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ నగర్ సబ్ స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం అధికారులకు వినతి పత్రం అందజేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మాదాల వెంకటేశ్వర్లు, రూరల్ కార్యదర్శి కొండా ప్రసాద్ మాట్లాడుతూ స్మార్ట్ మీటర్స్ వల్ల బిల్లు చెల్లించడానికి గడువు లేకుండా పోతుం దన్నారు. ఈ విధానం వల్ల వినియోగదారులపై పెనాల్టీ భారం పడుతుందన్నారు. ఇప్పటికే వినియోగదారులకు పైన ట్రూ అప్ చార్జీలు, సర్ చార్జీల పేరుతో దాదాపు 15 వేల కోట్ల రూపాయలు ప్రజలపై భారాలు వేశారన్నారు. .ఇప్పుడు స్మార్ట్ మీటర్ ఖరీదును కూడా వినియోగదారుల బిల్లులో భవిష్యత్తులో వసూలు చేస్తారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల్క సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుఎఉని విద్యుత్ ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లను రద్దుచేసి ,పాత మీటర్లనే కొనసాగించాలన్నారు. లేదంటే ప్రజాగ్రహానికి గురికవాల్సి వస్తుందని హెచ్చరించారు. సిపిఎం నాయకులు కే. పెంచల నరసయ్య, ఎన్. మాలకొండయ్య, ఎస్.కే. గయాజ్, సుజాతమ్మ, ఇందిర పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు

ఎస్‌ఎఫ్‌ఐ, డివైఎఫ్‌ఐ నాయకులపై

లాఠీ-ఛార్జి అమానుషం

ప్రజాశక్తి-నెల్లూరు :నెల్లూరులోని ఆర్ఎన్ఆర్ కళాశాలలో విద్యార్థిని ఆత్మహత్య ఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలలని, విద్యార్థిని కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ ఆందోళన చేస్తున్న విద్యార్థి, యువజన సంఘం నాయకులపై పోలీసులు లాఠీ ఛార్జి చేయడం అమానుషమని ప్రజా సంఘాల నాయకులు పేర్కొన్నారు. విద్యార్థి, యువజన సంఘాల నాయకులపై లాఠీ ఛార్జీ చేయడాన్ని నిరసిస్తూ సోమవారం వి.ఆర్.సి క్రీడా మైదానం నుంచి కలెక్టరేట్ వరకు ఐద్వా, ఎస్‌ఎఫ్‌ఐ, డివైఎఫ్‌ఐ తదితర ప్రజాసంఘాల సంయుక్త ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శివ కుమారి, మస్తాన్ బీ మాట్లడారు. ఆర్ఎన్ఆర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న హేమశ్రీ విద్యార్థి మరణంపై పూర్తి స్థాయిలో న్యాయవిచారణ చేపట్టాలని, విద్యార్థిని మృతికి కారణమైన కళాశాల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్న యువజన సంఘాల నాయకులపై ఐదో నగర పోలీసు స్టేషన్ సిఐ విచక్షణ కోల్పోయి లాఠీ చార్జీ చేయడం దారుణమన్నారు. తక్షణమే ఆ సిఐని సి.ఐ.ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. గడిచిన ఆరు నెలల్లో దాదాపు ఆరుగురు విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్న పరిస్థితి ఉందన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారన్నారు. ఆర్ఎన్ఆర్ కళాశాల ఘటనపై కనీస పరిశీలన చేయకుండా సంబంధిత అధికారి ఆర్ఐఓ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జాయింట్ కలెక్టర్‌కి వినతిపత్రం అందజేశారు. ఎస్‌ఎఫ్‌ఐ అధ్యక్ష కార్యదర్శులు తోడేటి.విక్రమ్,వెన్ను.నరేంద్ర డివైఎఫ్‌ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి.పి నరసింహ, ఎం.వి.రమణ ,ఐద్వా సంఘం నాయకులు కత్తి పద్మా, శంషాద్ పాల్గొన్నారు.

నగరంలో ర్యాలీ నిర్వహిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

ప్రధాని నరేంద్రమోడిని సన్మానిస్తున్న ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

ప్రధానిని కలిసిన ఎంపి 'వేమిరెడ్డి'

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి

ప్రధానమంత్రి నరేంద్ర మోడీని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం ఢిల్లీలో ప్రధానమంత్రి కార్యాలయానికి ఇతర ఎంపిలతో కలిసి వెళ్లిన ఎంపీ వేమిరెడ్డి ఈ సందర్భంగా ప్రధానమంత్రిని శాలువాతో సత్కరించారు. సందర్భంగా వేమిరెడ్డి ని ప్రధాని నరేంద్ర మోడి ఆప్యాయంగా పలకరించారు. దేశాన్ని అభివద్ధి పథంలో నడిపిస్తూ ఆపరేషన్ సిందూర్ ద్వారా దేశ సైనిక పరాక్రమాలను ప్రదర్శించారని ప్రధానమంత్రిని కొనియాడారు. నరేంద్ర మోడీ సారథ్యంలో దేశం మరింత పురోగమిస్తుందని ఎంపి వేమిరెడ్డి పేర్కొన్నారు

కాకాణి పూజితకు అభినందనలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : వైసిపి రాష్ట్ర మహిళా కార్యనిర్వహ క అధ్యక్షురాలుగా మాజీ మంత్రి కాకాణి కుమార్తె కాకాణి పూజిత నియమితుల య్యారు. ఈ నేపథ్యంలో ఆమెకు ఆ పార్టీకి చెందిన పలువు నాయకులు అభినందనలు తెలుపుతున్నారు. వైసిపి రాష్ట్ర మహిళా కార్యనిర్వాహక అధ్యక్షురాలుగా పదవి చేపట్టిన కాకాణి పూజిత మరిన్ని ఉన్నత పదవులు పొందాలని వైసిపి మండల కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్ ఆకాంక్షించారు. ఈ మేరకు శంకరయ్యగౌడ్‌తోపాటు వైసీపీ సీనియర్ నాయకులు చిల్లకూరు సుధీర్ రెడ్డి, ఇసనాక రమేష్ రెడ్డి, తలమం చి సురేంద్ర బాబు తదితరులు కాకాణి పూజితను అభినందించారు. భవిష్య త్తులో అత్యున్నత పదవులను అలంకరించాలని వారందరూ ఆకాంక్షించాౌరు.

పేదలకు మెరుగైన వైద్య సేవలు

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్ : హాస్పిటల్ ఆన్ వీల్స్ – ఇంటివద్దకే వైద్య వాహనాలను రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ప్రారంభించారు.. నగరంలోని జెండావీధి షాదీ మంజిల్ వద్ద మొబైల్ వైద్యశిబిరం నారాయణ హాస్పిటల్స్ వారు ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా మంత్రి నారాయణ పాల్గొన్నారు. పట్టణాలకే కాకుండా గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు రెండు కోట్లతో నారాయణ హెల్ప్ ఆన్ వీల్స్ వాహనాలను ఏర్పాటు చేశామన్నారు.రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ ,కమీషనర్ నందన్ ,టీడీపీ సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి ,మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ తాళ్ళపాక అనూరాధ ,నగర టీడీపీ అధ్యక్షులు మామిడాల మధు ,కార్పొరేటర్లు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత ముఖ్యం

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్ : ప్రజలందరూ 'హర్ ఘర్ తిరంగా – హర్ ఘర్ స్వచ్ఛత' కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కలెక్టర్ కె కార్తీక్ పిలుపునిచ్చారు. నగరంలోని విఆర్సి మైదానంలో నెల్లూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన హర్ ఘర్ తిరంగా.. హర్ ఘర్ స్వచ్ఛత ర్యాలీని జాయింట్ కలెక్టర్ కే కార్తీక్ ప్రారంభించారు. వి ఆర్ సి నుంచి గాంధీ బొమ్మ వరకు ర్యాలీ చేపట్టారు. జాయింట్ కలెక్టర్ కార్తీక్ మాట్లాడుతూ ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. జెడ్‌పి సిఇఓ మోహన్ రావు, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, అధికారులు, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

తహశీల్దార్‌కు సన్మానం

ప్రజాశక్తి - లింగసముద్రం : లింగసముద్రం మండలం తహశీల్దార్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఎం. కోటేశ్వరరావును టిడిపి మండల అధ్యక్షులు పూరిమిట్ల గురునాథం మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో ఆయనను కలిసి శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా మండలంలో ఉన్న పలు సమస్యలను గురునాథం ఆయన దృష్టికి తీసుకెళ్లారు. లింగసముద్రం గ్రామ టిడిపి అధ్యక్షులు గాలంకి ప్రసాద్ ఉన్నారు.

ఆస్పత్రిలో తనిఖీ

ప్రజాశక్తి-నెల్లూరు :జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల ఆదేశాల ప్రకారం, నెల్లూరు జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ టీబీ అధికారి డాక్టర్ ఎస్.కే. ఖాదర్ వల్లి నగరంలోని రెయిన్బో హాస్పిటల్, క్రెస్ట్ హాస్పిటల్, సాయి కపా రమాదేవి హాస్పిటల్, శ్రీరామ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, అపెక్స్ క్లినిక్‌లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. డాక్టర్ ఖాదర్ వల్లి తో పాటు టిబి నివారణ సిబ్బంది కే. తులసీరామ్, పి. హరీష్, జి. విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఐక్య పోరాటాలతో హక్కులు సాధన

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె. అజయ్‌కుమార్ - ఘనంగా సిఐటియు గుడ్లూరు మండల మహాసభ

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె అజయ్‌కుమార్

ప్రజాశక్తి -గుడ్లూరు

కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లను ప్రవేశపెట్టి పని గంటలను పెంచి వేసి కార్మికులపై భారాలు మోపిందని జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి కె అజయ్ కుమార్ విమర్శించారు. ఈ నేపథ్యంలో ఐక్య పోరాటాల ద్వారానే కార్మికులు తమ హక్కులు సాధించుకోవాలని సూచించాౌరు. గుడ్లూరు లోని శారద అంగన్‌వాడీ కేంద్రం వద్దనున్న కమ్యూనిటీ హాలులో సోమవారం గుడ్లూరు మండలం సిఐటియు మహాసభలు జరిగాయిఈ సభలకి మండల సిఐటియు అధ్యక్షులు కొట్టే వెంకయ్య అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి కే అజయ్ కుమార్ మాట్లాడుతూ కార్మికులు తమ హక్కుల కోసం ఐక్య పోరాటాలు చేసి న్యాయమైన హక్కులు సాధించుకోవాలన్నారు.ప్రై అనేక యాప్‌లు తీసుకొచ్చి అంగన్‌వాడీలపై పని భారం పెంచారన్నారు. ఆటో కార్మికుల దగ్గర అదన ప సుంకాలు వసూలు చేయడానికి, టోల్ గేట్లు ఏర్పాటు చేయడానికి పాలకులు ప్రయత్నిస్తున్నారన్నారు. ఇలా కార్మికులపై అనేక విధాలుగా భారాలు మోపుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకి లాభాలు తెచ్చి పెట్టేందుకు రైతుల దగ్గర ఉన్న పంట పొలాలని స్వాధీనం చేసుకొని ఇండో సెల్ కంపెనీకి 38 వేల ఎకరాలకు పైగా స్వాధీనం అప్పగించి వ్యవసాయ రంగాన్ని నిర్వీరం చేస్తుందని దుయ్యబట్టారు. ఈ నేపథ్యంలో కార్మికులు ఐక్య పోరాటాలు చేసి హక్కులు సాధించుకోవాలన్నారు. ఆటో కార్మికు లు ఫైనాన్సులు ద్వారా ఆటోలు నడపడం వల్ల విపరీతంగా నష్టపోతున్నారని, ఆటో కార్మికుల్ని ఆదుకోవడానికి ప్రభుత్వాలు పావలా వడ్డీ రుణాలు మంజూరు చేసి ఆదుకోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. స్మార్ట్ మీటర్లు ప్రతి గ్రామంలో బిగించడానికి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నాలు చేస్తుందనివీటిని వ్యతిరేకించాలని విద్యుత్ యూనియన్ నాయకులు రవికుమార్ పేర్కొన్నారు. కనీస హక్కుల సాధన కోసం అంగన్‌వాడీ కార్యకర్తలు ఏకతాటిపై నిలబడి 42 రోజులు పాటు పోరాటం చేశామని మండల సిఐటియు ప్రధాన కార్యదర్శి ఎస్కే పద్మజ తెలిపారు. మండల అంగన్‌వాడీ యూనియన్ నాయకులు అమర గీత తిరుపతమ్మ, మాంచాలి వీఆర్‌ఏల సంఘం నాయకులు నరసింహం రామయ్య ఆటో యూనియన్ కార్మిక సంఘం నాయకులు చేవూరు సైమన్ తదితరులు ప్రసంగించారు . ఆటో యూనియన్ కార్మికులు, వి ఆర్ ఏలు, తాపీ వర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

సిఐటియు మండల కమిటీ ఎన్నిక

గుడ్లూరు మండలం సిఐటియు నూతన కమిటీ 25 మందితో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా సిఐటియు కార్యదర్శి జి వెంకటేశ్వర్లు తెలిపారు సిఐటియు మండల నూతన కమిటీ కన్వీనర్ గా కొట్టే వెంకయ్య, కో కన్వీనర్ గా ఎస్కే పద్మజ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు కమిటీలో అమర గీత తిరుపతమ్మ కొమరగిరి సునీత ఎన్ నిర్మల శివ లీల భారతి కే రమాదేవి మాంచాలి కుమారి వరలక్ష్మి కొండమ్మ రవికుమార్ తదితరులు ఉన్నారు.ప

కొట్టే వెంకయ్య, కనీక్వనర్

ఎస్‌కె పద్మజ, కో కన్వీనర్

ఆటో కార్మికుల ఆందోళన

ప్రజాశక్తి-నెల్లూరు :జిల్లా ఆటో కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆటో కార్మికులు వి.ఆర్ కళాశాల క్రీడా మైదానం నుంచి కలెక్టరేట్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఆటో కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ కలెక్టరేట్ వద్ద ఆందోళన చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు టి వి వి ప్రసాద్ , ఆటో కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కె.సురేష్, రాజా మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని తాము స్వాగతిస్తున్నామని, అదే సమయంలో ఈ పథకం అమలు వల్ల ఆటో కార్మికుల జీవనం మరింత దారుణంగా తయారౌతు ందన్నారు. ఆటో కార్మికుల జీవనోపాధి దెబ్బతినకుండా తగిన పరిష్కారం చూడాలని కోరారు. కార్యక్రమంలో స్వర్ణ బాబురావు, డి లవన్ కుమార్, నున్న సురేష్ రాధయ్య, పెంచలయ్య, రవీంద్ర శ్యాంసన్, ఎం సుధాకర్ విజయ్, హరి, దయాసాగర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న కార్మికులు

నవాబుపేటలో కార్డెన్ సెర్చ్

ప్రజాశక్తి-నెల్లూరు :స్థానిక నవాబ్ పేట పరిధిలోని బోడిగాని తోట, అహ్మద్ నగర్, బర్మామా గుంట ప్రాంతాల్లో ఎస్పి జి.కృష్ణకాంత్ ఆదేశాల మేరకు కార్డన్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించారు.సోమవారం అడిషినల్ ఎస్పి సూచనల మేరకు నగర డిఎస్పి సింధుప్రియ పర్యవేక్షణలో 100 మంది సిబ్బందితో సుమారుగా 350 ఇళ్లను క్షుణంగా పరిశీలించారు. ఈ సమయంలో సరైన పత్రాలు లేని 35 బైకులు, 2 ఆటోలు స్వాధీనం చేసుకున్నారు. అనుమానితుల నుంచి వేలిముద్రలు సేకరించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మీడియాతో మాట్లాడుతూ నగరంలో నేర నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణ, అసాంఘీక శక్తుల నిర్మూలన చేపట్టాలన్న ప్రధాన ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు

క్రీడాకారులు ఎంపిక

ప్రజాశక్తి-నెల్లూరు : 38వ జాతీయ స్థాయి టగ్ ఆఫ్ వార్ పోటీలకు నవలాకులతోట జడ్‌పి హైస్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారు. మహారాష్ట్రలోని షిర్డీలో ఈనెల 22 నుంచి 25వ తేదీ వరకు జరగనున్న జాతీయ స్థాయి జూనియర్, సబ్ జూనియర్ టీమ్, మిక్స్‌డ్ ఈవెంట్స్ టగ్ ఆఫ్ వార్ పోటీలకు సంబంధించి ఈనెల 10న వింజ మూరులోని శ్రీ సాయి కాలేజీ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన నెల్లూరు నవలాకుల గార్డెన్స్ జడ్పీ హైస్కూల్ విద్యార్థులు పుష్పగిరి జాన్ విక్టర్, ఎంబేటి ఎల్లమ్మ, రేగళ్ల సుశీల, ఎంబేటి ధరణి, రేగళ్ల శ్రీ హర్షిత జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

ట్రాఫిక్ సమస్యను పరిష్కరించండి : సిపిఎం

ప్రజాశక్తి -నెల్లూరు

ముత్తుకూరు గేటు హరనాథపురం ప్రధాన సెంటర్ వద్ద ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం చూపాలని సిపిఎం 16వ డివిజన్ శాఖ బాధ్యులు ఆర్ శ్రీనివాసులు కోరారు. సోమవారం కలెక్టరేట్లో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 16వ డివిజన్ సిపిఎం నాయకులు, స్థానికులు ట్రాఫిక్ సమ స్యను వివరించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకో మని కోరుతూ వినతి పత్రం అందజేశారు. సిపిఎం నాయకులు కె సంపూర్ణమ్మ, రాజా, ఏ కుమారు, వెంకటేశ్వర్లు ఈశ్వరయ్య పాల్గొన్నారు

అర్జీ అందజేస్తున్న సిపిఎం నాయకులు ఆర్ శ్రీనివాసులు

అర్జీలకు సత్వర పరిష్కారం

ప్రజాశక్తి-నెల్లూరు : ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలకు త్వరితగతిన పరిష్కారం చూపాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కె. కార్తీక్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లో తిక్కన ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఇతర అధికారులతో కలిసి ప్రజల నుంచి పలు సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా, వచ్చిన సమస్యలను నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని అన్నారు. డిఆర్ఓ హుస్సేన్ సాహెబ్, డ్వామా పిడి గంగా భవాని, డి ఆర్ డి ఎ పిడి నాగరాజ కుమారి, హౌసింగ్ పీడీ వేణుగోపాల్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సుజాత, హార్టికల్చర్ ఏడి సుబ్బారెడ్డి, విద్యుత్ ఎస్ ఈ విజయన్ పాల్గొన్నారు.

నెల్లూరు కార్పొరేషన్ : ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందుకున్న సమస్యలకు నిర్దేశించిన గడువులోపు పరిష్కారం అందించాలని అధికారులను కమిషనర్ వై.ఓ. నందన్ ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికను నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ విభాగం సమావేశ మందిరంలో నిర్వహించారు. కమిషనర్ నందన్ పాల్గొని అర్జీలను స్వీకరించారు. డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ రామ్ మోహన్ రావు, ఆరోగ్య శాఖధికారి డాక్టర్ కనకాద్రి, సెక్రటరీ శ్రీలక్ష్మి, టి.పి.ఆర్.ఓ వాసు బాబు ఉన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న కమిషనర్ నందన్

సైదాపురం : మండలంలో సోమవారం ప్రజా సమస్య పరిష్కారం వేదిక కార్యక్రమం రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ సుభద్ర ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల స్థాయిలో జరిగే గ్రీవెన్స్ కార్యక్రమానికి మండల స్థాయిలో ఉండే అధికారులు పూర్తిస్థాయిలో హాజరు కాకపోవడంతో తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో తెలియక అయోమయంలో ప్రజలు పడ్డారు.సోమవారం జరిగిన గ్రీవెన్స్ కు రెవిన్యూ, ఐసిడిఎస్, వెలుగు, అధికారులు మాత్రమే హాజరయ్యారు. దీనిపై తహసిల్దార్ సుభద్ర, ని వివరణ కోరగా హాజరుకాని అధికారులకు మెమో లు జారీ చేసి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

దుకాణాలు తొలగింపు

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్ : ఎ.సి సుబ్బారెడ్డి కూరగాయల మార్కెట్ పరిసరాలలో రోడ్లను ఆక్రమిస్తూ ట్రాఫిక్ అంతరాయాలకు కారణంగా నిలుస్తున్న రోడ్డు మార్జిన్ దుకాణాలను తొలగించి, తిరిగి ఏర్పాటు చేయకుండా ప్రతిరోజు పర్యవేక్షించాలని కమిషనర్ వై.ఓ నందన్ శానిటేషన్ విభాగం అధికారులను ఆదేశించారు.పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక ఏసి సుబ్బారెడ్డి కూరగాయల మార్కెట్ పరిసర ప్రాంగణాలను కమిషనర్ పరిశీలించారు. నగరపాలక సంస్థ ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కనకాద్రి, శానిటరీ సూపర్వైజర్ ఆశీర్వాదం, వార్డు సచివాలయ శానిటేషన్ కార్యదర్శి హీన ఉన్నారు.

రిక్షాలు పంపిణీ

ప్రజాశక్తి -వలేటివారిపాలెం : గ్రామపంచాయతీలో ఇంటింటికి చెత్త సేకరణ కార్యక్రమంలో భాగంగా పంచాయతీ నిధులతో రెండు చెత్త రిక్షాలను కొనుగోలు చేసిన అధికారులు ప్రజాప్రతినిధులు సోమవారం క్లాప మిత్రులకు పంపిణీ చేశారు డిప్యూటీ ఎంపీడీవో నారాయణ సర్పంచ్ సాదు శ్రీలత పంచాయతీ కార్యదర్శి మురళి నాయకులు కాకుమాను ఆంజనేయులు వలేటి మధుసూదన్ చెంచు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - లింగసముద్రం : నూతనంగాబాధ్యతలు చేపట్టిన లింగసముద్రం మండల విద్యాశాఖ అధికారి కనపర్తి మాల్యాద్రిని సోమవారం ఉదయం 11 గంటలకు మండల విద్యా వనరుల కేంద్రంలో లింగసముద్రం మాజీ మండల పరిషత్ అధ్యక్షులు,టిడిపి నాయకులు పూరిమిట్ల బాలకోటయ్య మర్యాద పూర్వకంగా కలిశారు. మండలంలోని వివిధ పాఠశాలల్లో పేరుకుపోయిన పలు సమస్యలను పరిష్కరించాలని ఆయన్ను కోరారు. తిమ్మారెడ్డి పాలెం టిడిపి నాయకులు మద్దు బాలు కూడా ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలని సిపిఎం ధర్నా

ప్రజాశక్తి-ముత్తుకూరు

ముత్తుకూరు తహశీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం సిపిఎం పంటపాలెం శాఖ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ధర్నాను ఉద్దేశించి సిపిఎం మండల కమిటీ సభ్యులు దువ్వూరు ఏడుకొండలు మాట్లాడుతూ పంటపాలెం పంచాయితీలో 13 పామాయిల్ పరిశ్రమలు ఉన్నాయని వాటి వెలువడే కాలుష్యం కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న తమ గ్రామస్తులకు సిఎస్ఆర్ నిధుల నుండి నెలకు 30 కేజీల బియ్యం రూ.3వేల నగదును పెండింగ్‌లో ఉన్న మత్స్య కార్మిక ప్యాకేజీ బ్యాలెన్స్ రూ.18050లను వెంటనే పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు. సిపిఎం ముత్తుకూరు మండల కమిటీ సభ్యులు షేక్ మస్తాన్ సా మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న పొల్యూషన్ ప్యాకేజీని పంపిణీ చేయాలని కాలుష్యానికి గురైన ప్రజలను ఆదుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో సిపిఎం శాఖ సభ్యులు రంగయ్య, తిరుపతి శేషయ్య, నాసిన పుల్లయ్య మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ప్రయివేట్ ఆస్పత్రుల్లో నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి-కావలి : ప్రయివేట్ ఆస్పత్రులు నిర్వహించే నిర్వాహకులు కచ్చితంగా ప్రభుత్వ నిబంధనలను పాటించాలని, నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ పి.బ్రిజిత హెచ్చరించారు. సోమవారం కావలి పట్టణంలోని ప్రవీణ్ హాస్పిటల్, లైఫ్ కేర్ హాస్పిటల్, లతా తల్లి పిల్లల హాస్పిటల్, రఘురాజ్ హాస్పిటల్, లక్ష్మీనారాయణ హాస్పిటల్, ఎస్.వి. ల్యాబ్‌లను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా హాస్పిటల్ నిర్వహిస్తున్న వివిధ రికార్డులను, రోగులకు అందిస్తున్న సేవలను, వాటి నమోదు రికార్డులను పరిశీలించారు. ప్రయివేట్ హాస్పిటల్ నిర్వహిస్తున్న ప్రతిఒక్కరూ ఆంధ్రప్రదేశ్ అల్లోపతి క్లినికల్ కేర్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 2002కింద తప్పనిసరిగా నమోదు చేసుకోవాలన్నారు. లేనియెడల చట్టపరమైన చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. డాక్టర్ వెంకటలక్ష్మి, గైనకాలజిస్ట్, డాక్టర్ మెగానాథ్, డిప్యూటీ సహాయ అధికారి ఎస్.శివకుమార్ పాల్గొన్నారు.

మూడేళ్లకోసారి పొగాకు బ్యారెన్ల రిజిస్ట్రేషన్

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని డిసిపల్లి పొగాకు వేలం కేంద్రం పరిధిలో 2025-26 పంటకాలానికి పొగాకు బోర్డు ఎఫ్‌సివి పొగాకు గిరాకీ, ప్రస్తుత నిల్వలను దృష్టిలో ఉంచుకొని ఏపీలో 142 మిలియన్ కిలోల పొగాకు ఉత్పత్తికి అనుమతి ఇచ్చారని పొగాకు వేలం కేంద్రం ఆక్షన్ సూపరింటెండెంట్ జి.రాజశేఖర్ తెలిపారు. పొగాకు రైతుల కోరిక మేరకు భారత వాణిజ్య పరిశ్రమ మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఉత్తర్వులను అనుసరించి ఈ ఏడాది నుండి పొగాకు బ్యారెన్ల రిజిస్ట్రేషన్ 3ఏళ్లకు ఒక్కసారి మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఎఫ్‌సివి పొగాకు బ్యారెన్ల రిజిస్ట్రేషన్‌లు ఆగస్టు 18నుండి ప్రారంభమవుతాయన్నారు. ఎటువంటి అపరాధ రుసుము లేకుండా అక్టోబర్ 27 వరకు, రూ.100 అపరాధ రుసుముతో నవంబర్ 7వరకు, రూ.400 అపరాధ రుసుముతో నవంబర్ 19వరకు రిజిస్ట్రేషన్ దరఖాస్తులు స్వీకరిస్తారన్నారు. అలాగే దక్షిణ ప్రాంత తేలిక నేలల్లో ఒక బ్యారెన్‌కు 2.90 హెక్టార్లు, బ్యారెన్‌కు 3665 కిలోలు పొగాకు పండించడానికి అనుమతి ఇవ్వగలరన్నారు. 2025-26 ఏడాదిలో రిజిస్ట్రేషన్ అయిన పొగాకు రైతులు 2028 వరకు రిజిస్ట్రేషన్ చేయనవసరం లేదు. ఈ సంవత్సరం రెన్యూవల్ అయిన బ్యారెన్‌లు 3ఏళ్లు వరకు రద్దు చేయబడవని, బ్యారెన్ బదిలీలు ఉండవని, లీజు అగ్రిమెంట్లు 3సంవత్సరాలకు రెన్యూవల్ చేసుకోవాలన్నారు. ఎఫ్‌సివి పొగాకు విత్తనాలు ఎన్‌జిటి సిపి కందుకూరులో అందుబాటులో ఉన్నాయన్నారు. కమర్షియల్ వేసే రైతులు పొగాకు బోర్డులో తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. పొగాకు నారును బ్యారెన్ ఉన్న రైతులకు మాత్రమే అమ్మాలని, వాటికి సంబంధించిన వివరాలను బోర్డు అధికారులకు తెలియచేయాలన్నారు.

చల్లా వెంకటేశ్వర్లుకు సన్మానం

ప్రజాశక్తి-వింజమూరు : సొసైటీ చైర్మన్‌గా నియమితులైన చల్లా వెంకటేశ్వర్లును పైన యువత ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సోమవారం ఉదయం తమిదపాడు, కాటేపల్లి, శంఖవరం, వెంకట్రాజుపాలెం తదితర గ్రామాలకు చెందిన యువకులు, టిడిపి నాయకులు, చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ స్వగ్రామం అయిన బొమ్మరాజుచెరువులోని నివాసానికి చేరుకుని శాలువాలతో ఘనంగా సత్కరించారు. స్వీట్ పంచి సంబరాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వింజమూరు మండల రాజకీయాల్లో పరిణతి కలిగిన నేత చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ అని పేర్కొన్నారు. చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ హయాంలో వింజమూరు సొసైటీ మరింతగా అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు. పార్టీ కోసం నిరంతరం శ్రమించే చల్లా వెంకటేశ్వర్లును సొసైటీ చైర్మన్‌గా నియమించడం అభినందనీయమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్‌కు టిడిపి నేతలు ధన్యవాదాలు తెలియజేశారు.

ఎస్‌టి కాలనీలో ఆధార్ క్యాంపులు

ప్రజాశక్తి-వింజమూరు : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు అందరికీ అందాలనే ఉద్దేశంతో ప్రతి ఒక్కరికీ ఆధార్ ఉండాలని ఆదేశాల మేరకు వింజమూరు మండలంలోని ఎస్‌టిల కోసం ప్రత్యేకంగా ఆధార్ క్యాంపులను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే సోమవారం వింజమూరులోని ఎస్‌టిల కాలనీలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆధార్ కేంద్రంలో ఆధార్ నమోదు కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో మండల అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

పంట పొలాల్లో పరిశీలన

ప్రజాశక్తి-కోవూరు : కోవూరు గ్రామ పరిధిలోని వరి పొలాల్లో గింజలు రంగు మారడం రైతులను ఆందోళనకు గురిచేస్తోందని, ఈ సమస్యపై సమీక్ష జరిపిన ఎఆర్ఎస్ (అగ్రికల్చర్ రీసెర్చ్ స్టేషన్) శాస్త్రవేత్తలు మధుసూదన, పద్మశివ, శ్రీలక్ష్మి సోమవారం స్వయంగా పొలాల్లోకి వెళ్లి పంట స్థితిని పరిశీలించారు. పంటలో గింజలు ఎక్కువ శాతం రంగు మారినట్లు గుర్తించిన వారు, ఇది ఫంగల్ వ్యాధి ప్రభావమని నిర్ధారించారు. సమస్యను అదుపులోకి తెచ్చేందుకు టిల్ట్ (ప్రొపికొనజోల్ 150 మి.లీ./ఎకరా) లేదా కాసుగామైసిన్ 400 - 500 మి.లీ./ఎకరా నీటిలో కలిపి పిచికారీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో కోవూరు సహాయ వ్యవసాయ అధికారి అనిత, వ్యవసాయ అధికారిణి రజనీ తదితరులు పాల్గొని రైతులకు దిశానిర్దేశం చేశారు.

రైతులకు శిక్షణ తరగతులు

ప్రజాశక్తి-దుత్తలూరు : మండలంలోని ఏరుపాడు గ్రామంలో నిర్వహించిన రైతులకు శిక్షణ తరగతులలో జిల్లా వనరుల కేంద్రం డిఆర్‌సిఏడి వి.దేవసేన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ శిక్షణలో పలు వరి రకాల సాగు విధానం గురించి, నారుమడి యాజమాన్య పద్ధతులు జింక్ లోప నివారణ చర్యలు గురించి రైతులకు తెలియజేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సిహెచ్. మదన్ మోహన్, విలేజ్ అగ్రికల్చర్ ఆఫీసర్ చంద్రశేఖర్, గ్రామ సర్పంచ్ పోలంరెడ్డి వెంకటరత్నం, గ్రామ టిడిపి సీనియర్ నాయకులు దారపనేని చెన్నకేశవులు, మాజీ సర్పంచ్ మాలి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో పరిశీలన

ప్రజాశక్తి-సంగం : మండలం గాంధీజన సంఘంలోని ప్రాథమిక పాఠశాలను జనసేన నాయకులు దాడి భూమశేఖర్ సందర్శించారు. పాఠశాల ఆవరణలో ఉన్న కోనో కార్పస్ చెట్లను తొలగించాలని హెడ్మాస్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. కోనో కార్పస్ చెట్ల వల్ల విద్యార్థులు అనారోగ్యాలకు గురవుతారని తెలిపారు. డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు గ్రామాలలో పర్యటించి కోనోకార్పస్ చెట్లను తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ చెట్ల వల్ల పర్యావరణానికి హాని కలుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో జనసేన నాయకులు పాల్గొన్నారు.

అన్‌కాల్ డ్రైవర్ల నియామకానికి దరఖాస్తులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆర్టీసి బస్సులకు అన్‌కాల్ డ్రైవర్ల నియామకాలు జరుగుతున్నాయని, అర్హత ఉన్నవారు దరఖాస్తు చేసుకోవచ్చని సోమవారం ఆత్మకూరు ఆర్టీసి డిపో మేనేజర్ ఎ.శివశేఖర్ యాదవ్ తెలిపారు. ఆత్మకూరు ఆర్టీసి డిపో పరిధిలో అన్‌కాల్ పద్ధతిన ఆర్టీసి బస్సులను డ్రైవర్లుగా నడిపేందుకు హెవీ లైసెన్స్ ఉండి 18నెలల పాటు వాహనం నడపడంలో అనుభవం ఉండి 39ఏళ్ల లోపు వయస్సు అవసరమని అందువలన అర్హులు ఉన్నవారు ఆత్మకూరు ఆర్టీసి డిపో కార్యాలయంలో తమ పేరును నమోదు చేసుకొని వారు సూచించిన విధంగా సూచనలు పాటించాలని డిపో మేనేజర్ తెలిపారు. అన్‌కాల్ పద్ధతి అనగా అవసరమైన సమయంలో ఫోన్ చేసి విధులకు తీసుకోవడం జరుగుతుంది. ఆ విధంగా అర్హతలలో ఉన్న వారికి ఆర్టీసి డ్రైవర్‌గా చేయవచ్చని తెలిపారు.

స్మార్ట్‌మీటర్లకు వ్యతిరేకంగా సిపిఎం ధర్నా

విడవలూరులో...

ప్రజాశక్తి-విడవలూరు

మండల పరిధిలోని విడవలూరు సబ్‌స్టేషన్ వద్ద సోమవారం స్మార్ట్ మీటర్లు వద్దు అంటూ సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుళ్లూరు గోపాల్ మాట్లాడుతూ ప్రభుత్వం ట్రూ అప్ ఛార్జీలు మోపుతూ పేద ప్రజల నడ్డి విరగొడుతూ ప్రజలపై విద్యుత్ ద్వారాన్ని మోపుతున్నారన్నారు. టిడిపి నాయకులు ఎన్నికల సమయంలో స్మార్ట్ మీటర్లు పెడితే వాటిని అని చెప్పిన వారు నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత మాట తప్పి స్మార్ట్‌మీటర్లు పెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. స్మార్ట్‌మీటర్లు బిగించడమే కాదు.. పది సంవత్సరాలు పాటు నిర్వహణ బాధ్యత అదానీ కంపెనీకి అప్పజెప్పేశారని విమర్శించారు. మొత్తం ప్రయివేట్ కంపెనీల చేతిలోకి వెళ్లిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఖాదర్ మస్తాన్, తలారి సురేష్, కుడుముల మోహన్, పి సురేంద్రబాబు, బడుగు సుబ్బయ్య, బడుగు మనోహర్, పోసిన శ్రీనివాసులు, హజరత్, మోడీ గుంట రామచంద్రయ్య, చిట్టేటి పిచ్చియ్య, పసుపులేటి సుధాకర్, పసుపులేటి దివ్య, చేవూరు సుస్మిత, ఆడపూడి భాగ్యమ్మ, సిపిఎం నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

జలదంకిలో..

ప్రజాశక్తి-జలదంకి : జలదంకి కరెంట్ ఆఫీస్ (సబ్‌స్టేషన్) ఎదుట అదాని ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని సిపిఎం, రైతు వ్యవసాయ కార్మికులతో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. విద్యుత్ ఛార్జీలు ఇష్టానుసారం పెంచకుండా తగ్గించాలని ప్రభుత్వం ఇష్టానుసారం కరెంటు వినియోగదారులపై భారాలు పెంచుకుంటూ పోతే పోరాటాలను ఉధృతం చేస్తామని రైతు సంఘం జిల్లా నాయకులు రావి మాల్యాద్రి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం కావలి ప్రాంతీయ కమిటీ కన్వీనర్ గడ్డం మాల్యాద్రి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు టీ మాల్యాద్రి, సిపిఎం జలదంకి శాఖ సభ్యులు ఆంథోనీ, మహిళా సంఘం సభ్యులు విజయలక్ష్మి, రైతు వ్యవసాయ కార్మిక సంఘంల నుండి చింతం వెంకటేశ్వర్లు రెడ్డి, కొండారెడ్డి మూగ శ్రీనివాసులు, తుమ్మల మాల్యాద్రి రెడ్డి, గుండగోలు వెంకటేశ్వర్లు, గోపసాని మాల్యాద్రి, దేవరకొండ బాలయ్య, పాజర్ల సాగర్ సాగర్, తదితరులు పాల్గొన్నారు.

కోవూరులో..

ప్రజాశక్తి-కోవూరు : కోవూరు బజార్ సెంటర్లో స్మార్ట్ మీటర్లు వెతిరేకించాలని కరపత్ర ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గండవరపు శేషయ్య మాట్లాడుతూ ఇళ్లకు అదానీ స్మార్ట్ మీటర్లు బిగించ వద్దని స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు. ఇప్పటికే అదనపు చార్జీలు పేరుతో అధికంగా కరెంట్ బిల్లులు వసూలు చెయడం ప్రభుత్వం చేస్తున్న యత్నాలను ప్రజలు తిప్పి కొట్టాలన్నారు. కార్యక్రమంలో నాయకులు బుజ్జయ్య, పెద్దన్నా, ఛాన్ బాషా, సుబ్బారావు, భాస్కర్, మల్లికార్జునరెడ్డి, శివ, గోవర్ధన్, ఎజ్దాని, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

ఆక్రమణదారుడిపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-నెల్లూరు

నెల్లూరు రూరల్ మండలంలోని మట్టెంపాడు గ్రామంలో 30 అడుగుల బాటను ఆక్రమించిన రాచమల్లు రమేష్‌పై చర్యలు తీసుకోవాలని సిపిఎం నాయకులు పేర్కొన్నారు. మట్టెంపాడు సర్వే నెంబర్ 3లో సాగు చేసుకుంటున్న గ్రామస్తులకు పట్టాలు ఇవ్వాలని కోరుతూ సిపిఎం నెల్లూరు రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆఫీస్‌లోని డిఆర్‌ఒకు వినతి పత్రం అందజేశారు. అనంతరం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆలూరు తిరుపాలు, మండల కార్యదర్శి పూడిపర్తి జనార్ధన్‌లు మాట్లాడుతూ నెల్లూరు రూరల్ తహాశీల్దారుకు రిపోర్ట్ చేసినప్పటికీ రాచమల్లు రమేష్‌పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో గ్రామంలోకి పోయే 30 అడుగుల బాటను ఆక్రమించి ఎలాంటి హక్కులు లేకపోయినా 30 ఎకరాలలో టెంకాయ మొక్కలను నాటుతూ తన పనిని కొనసాగిస్తున్నాడని రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం వెంటనే చర్యలు తీసుకొని గ్రామంలోకి పోయే బాటను, 30ఎకరాల ఇనామ్ భూములను అన్యాక్రాంతం చేయకుండా కాపాడాలని మట్టెంపాడు పేదలు సాగు చేసుకుంటున్న 110 ఎకరాలకు పట్టాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా సెక్రటేరియట్ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు ఎన్ రఘురామయ్య, గ్రామస్తులు పి దయాకర్, తదితరులు పాల్గొన్నారు.

పిఎసిఎస్ చైర్మన్‌ల నియామకం

ప్రజాశక్తి-కావలి

గుంటూరు మల్లికార్జున (మద్దురపాడు)

ఏందేటి హరికృష్ణ (ఇందుపూరు)

సందు వెంకయ్య (సర్వాయపాలెం)

కాటా భాస్కర్ రెడ్డి (కావలి)

కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ఆశీస్సులతో కావలి నియోజకవర్గంలోని పిఎసిఎస్‌లకు చైర్మన్ల, సభ్యుల నియామకం సోమవారం జరిగింది. కావలి పిఎసిఎస్ చైర్మన్‌గా కాటా భాస్కర్ రెడ్డి, సభ్యులుగా సోమయ్యగారి రమణ, కమతం ప్రసాద్‌లను నియమించారు. మద్దూరుపాడు పిఎసిఎస్ చైర్మన్‌గా గుంటూరు మల్లికార్జున, సభ్యులుగా కొమర వెంకటేశ్వర్లు, పాపనబోయిన సుబ్బారావు నియామకం జరిగింది. సర్వాయపాలెం పిఎసిఎస్ చైర్మన్‌గా సందు వెంకయ్య, సభ్యులుగా మంగలి తిరుమల, డేగ తిరుమలలని నియమించారు. ఇందూపూరు పిఎసిఎస్ చైర్మన్‌గా ఏందేటి హరికృష్ణ, సభ్యులుగా ఎస్‌కె బాబయ్య, గుణపాటి ఫణికుమార్ రెడ్డి నియామకం జరిగింది. పెద పుత్తేడు పిఎసిఎస్ చైర్మన్‌గా ఈదల రవి క్రిష్ణారెడ్డి, సభ్యులుగా సంగవరపు శ్రీనివాస శర్మ, కాకులూరి శ్రీహరి నియామకం జరిగింది. నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టబోతున్న వీరికి ఎంఎల్‌ఎ అభినందనలు తెలిపారు. త్వరలో వీరు ప్రమాణ స్వీకారంచేయనున్నారు. పిఎసిఎస్‌ల నుండి రైతులకు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందేలా చూడాలని ఎంఎల్‌ఎ కోరారు.

వీఆర్‌ఎలకు ప్రమోషన్లు ఇవ్వాలి

ప్రజాశక్తి-అనంతసాగరం

తెలంగాణ రాష్ట్రంలో మాదిరిగా రాష్ట్రంలో కూడా విఆర్‌ఎలకు పేస్కేల్ అమలుచేయాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, అర్హులైన విఆర్‌ఎలు అందరికి ప్రమోషన్లు ఇవ్వాలని గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం జిల్లా అధ్యక్షుడు వెన్నుపాటి లక్ష్మయ్య డిమాండ్ చేశారు. గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం మండల మహాసభ జరిగింది. అనంతరం 9మందితో గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం మండల కమిటి ఏర్పాటు చేశారు. సంఘం మండల గౌరవ అధ్యక్షులుగా అన్వర్ బాషా, సంఘం మండల అధ్యక్షుడుగా పి వెంకట కృష్ణ, మండల కార్యదర్శి సిహెచ్. రవి, ట్రెజరర్ ఎస్‌కె.మొహిద్దిన్, ఉపాధ్యక్షులుగా వి.అశోక్, సహాయ కార్యదర్శి పెంచలయ్యలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎన్.నారాయణ, జిల్లా సహాయ కార్యదర్శి వై.బాబు, విఆర్‌ఎలు పాల్గొన్నారు.

'నులిపురుగులను నులిమేద్దాం..'

ప్రజాశక్తి-సీతారాంపురం : స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా ఎంపిడిఒ, తహశీల్దారు ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులిపురుగులను నులిమేద్దాం.. అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలం మొత్తం మీద 3504 నులి పురుగు మాత్రలు మాత్రలు 82 పాఠశాలలో పంపిణీ చేశామన్నారు. ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయసు గలవారు వీటిని వినియోగించుకుని సురక్షితంగా ఉండాలన్నారు. ఈ మాత్రలు స్థానిక అంగన్‌వాడీ మరి స్కూల్స్ కళాశాలలో అందుబాటులో ఉన్నాయన్నారు. అదేవిధంగా ఈ మాత్రలు వేసుకున్న కిషోర్ బాల బాలికలకు వాంతులు, విరోచనాలు, నీరసం, లాంటివి కలిగే అవకాశం ఉందన్నారు. మీరు కంగారు పడకుండా స్థానిక 104 సమాచార అందించి తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రతిపాఠశాలలో పరిసరాలను పరిశీలభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో తహశీల్దారు కృష్ణారెడ్డి, ఎంపిడిఒ సాయిప్రసాద్, స్థానిక పిహెచ్‌సి డాక్టర్ శ్వేతా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సచివాలయం ఎదుట సిపిఎం ఆందోళన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆందోళన చేపడుతున్న సిపిఎం నాయకులు

ఆత్మకూరు సిపిఎం నేత ఆత్మకూరు నాగయ్య ఆధ్వర్యంలో సోమవారం సచివాలయం ఎదుట నాయకులు నిరసన చేపట్టారు. గత ప్రభుత్వం స్థాపించిన వ్యవస్థలో 1000 చదరపు అడుగుల స్థలం కలిగిన ప్రజలకు ప్రభుత్వ పథకాలు, ఉచిత గ్యాస్, రైతు భరోసా పథకం ఆపివేయడం, తెల్ల రేషన్ కార్డుల అందజేయకపోవడం, అధిక విద్యుత్ ఛార్జీలు, స్మార్ట్ మీటర్ల బిల్లులపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం నాగయ్య మాట్లాడుతూ, గత ప్రభుత్వం 6 అంకణాల స్థలం, ప్రస్తుత ప్రభుత్వం 12 అంకెల స్థలం అందిస్తున్నప్పటికీ, ప్రభుత్వ పథకాలకు అర్హులైన వారికి న్యాయం జరగడం లేదని, 12, 13, 14, 15 వార్డుల ప్రజల సమస్యలపై అధికారుల నుంచి సానుభూతి లేదని విమర్శించారు. అదనంగా, స్థలాలపై పన్నులు వేయడం, స్మార్ట్ మీటర్ల వల్ల బిల్లులు పెరగడం, ఫించన్ రద్దు ప్రక్రియలపై కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు. పైన చెప్పబడిన సమస్యలు చెప్పేందుకు పలుమార్లు సచివాలయానికి విచ్చేసిన సందర్భంలో సిబ్బంది అందుబాటులో ఉండడం లేదని నాగయ్య ఆరోపించారు. సచివాలయ ఉద్యోగులు అందుబాటులో ఉండడం లేదంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

విఆర్‌ఎలకు సకాలంలో వేతనాలివ్వాలి

ప్రజాశక్తి-మర్రిపాడు

తహశీల్దారు కార్యాలయం ఎదుట నిరసన చేస్తున్న దృశ్యం

17 గ్రామ సచివాలయాలలోని 24గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న గ్రామ సహాయకులకు మూడు నెలల నుండి వేతనాలు అందక అవస్థలు పడుతున్నామని తహశీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం నిరసన వ్యక్తం చేశారు. వేతనాలకు సంబంధించి తహశీల్దార్‌ను కలిసి అడుగగా బిల్లులు తయారు చేసే సీనియర్ అసిస్టెంట్ లేనందున మీ కోడ్ ఇన్ యాక్టివ్‌లో ఉన్నందున జీతాలు రాలేదన్నారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు రత్నయ్య మాట్లాడుతూ తహశీల్దార్ కార్యాలయంలో ఉన్న ఉద్యోగులు 1వ తేదీన వేతనాలు తీసుకుంటున్నారు. కానీ విఆర్‌ఎలకు ఎందుకు జీతాలు రాలేదన్నారు. సిబ్బందికి ఉన్న కోడ్ విఆర్‌ఎలకు వర్తించదా.. మూడు నెలలు నుండి జీతాలు రాక పోతే వాళ్ల కుటుంబాలను ఎలా పోషించుకుంటారన్నారు. గతంలో ఉన్న జూనియర్ అసిస్టెంట్ బదిలీకాగా, మరొకరితోనైనా బిల్లులు తయారు చేసి జీతాలు వారికి వచ్చే విధంగా చేయాల్సిన బాధ్యత తహశీల్దార్‌కు ఉందన్నారు. ఇప్పటికైనా తహశీల్దార్ స్పందించి కోడ్ యాక్టీవేషన్ చేసి విఆర్‌ఎలకు వేతనాలు ఇచ్చేందుకు సహకరించాలన్నారు. లేని యెడల కార్యాలయం ఎదుట ధర్నాకు దిగుతామన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సయ్యద్ రహంతుల్లా, విఆర్‌ఎల జిల్లా ప్రధాన కార్యదర్శి గడి ఓబులేసు, మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు నానాజీ, సుబ్బారావు, విఆర్‌ఎలు పాల్గొన్నారు.

వేట సమస్యలు పరిష్కరించండి..

ప్రజాశక్తి-కావలి

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

రాష్ట్రంలో ఉన్న మత్స్యకార తీర ప్రాంతంలలో అక్రమంగా ప్రవేశించిన కడలూరు, కారైల్ బోట్లలో వేటకు వస్తున్న ఇతర రాష్ట్రాల వారి నుంచి వస్తున్న సమస్యలను పరిష్కరించాలని బిసి ఐక్యత భవన్ రాష్ట్ర అధ్యక్షులు అద్దంకి ప్రభాకరరావు, గౌరవాధ్యక్షులు ఉరిటి గోవిందు, ప్రధాన కార్యదర్శి చిన్ని వరప్రసాద రావు సోమవారం కావలి పట్టణంలోని ఆర్‌డిఒ కార్యాలయంలో ఉన్న ఆర్‌డిఒ ఎం.సన్నీవంశీకృష్ణకి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బిసి నాయకులు మాట్లాడుతూ భారతదేశంలో సముద్రతీరం ఉన్న రెండో రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఉండడంతో బడుగుబలహీన వర్గాల మత్స్యకారులు సముద్రవేటకు వెళ్లి, ఉపాధి పొందుతున్నారన్నారు. తమిళనాడుకు చెందిన కడలూరు, కర్తల్ బోట్లు వచ్చి అక్రమంగా వేట చేస్తూ ఆంధ్ర ప్రదేశ్ మత్స్యకారుల జీవనోపాధి దెబ్బ తీస్తున్నారని తెలిపారు. దానిపై పలుమార్లు మత్స్యకారులు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లిన ఫలితం లేకపోవడంతో ఆంధ్రప్రదేశ్ మత్స్యకారులు ఆవేదనకు గురవుతున్నారన్నారు. రెండు రాష్ట్రాలకు సంబంధించిన సమస్యలు పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని కోరుతున్నామన్నారు. మత్స్యకారుల ఉపాధి దెబ్బతీస్తున్న తమిళనాడుకు సంబంధించిన బోట్లను రాష్ట్రంలో రాకుండా అధికారులు చూడాలని ఒకవేళ వస్తే కేసులు పెట్టి కఠినంగా శిక్షలు జరిమానాలు విధించాలని కోరుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో గిరి, ఉదయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

సోమనబోయిన రాజశేఖర్

'సోమనబోయిన'ను వరించిన పిఎసిఎస్ చైర్మన్ పదవి

ప్రజాశక్తి-సీతారాంపురం

సీతారాంపురం మండలం మారంరెడ్డిపల్లె సొసైటీ చైర్మన్ పదవి సోమనబోయిన రాజశేఖర్‌ను వరించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీని నమ్ముకున్న వాళ్లకు ఎప్పటికైనా న్యాయం జరుగుతుందని, అదేవిధంగా పార్టీని నమ్ముకున్న తనకు ఎన్నో అవాంతరాలు ఓటములు చవి చూశాను.. అయినా.. పార్టీని ఏనాడు విస్మరించలేదన్నారు. పార్టీని నమ్ముకున్నాను కాబట్టి తన కృషికి నాటికి విజయం చేకూరిందని తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పచెప్పిన ప్రభుత్వానికి ఉదయగిరి శాసనసభ్యులు కాకల సురేష్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. తనకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించిన టిడిపి కార్యకర్తలకు అదే విధంగా జనసేన నాయకులకు ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు చెన్నకేశవులు వెంగలచిట్టి వెంకటేశ్వర్లు, మండల కోఆర్డినేటర్ చింతల శీను, విక్కీ ఏడుకొండలు, జనసేన నాయకులు భోగినేని కాశీరావు, నాయకులు పలువురు పాల్గొన్నారు.

సొసైటీ చైర్మన్‌గా సత్యనారాయణ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్‌గా పరిటాల సత్యనారాయణ నియమితులయ్యారు. ఈ సందర్భంగా పరిటాల సత్యనారాయణ మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనకు ఈ పదవి ఇచ్చినందుకు మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి, సహకరించిన తాళ్లూరి గిరినాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. సొసైటీ పరిధిలోని రైతులకు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండి వారికి సహకరిస్తానని సత్యనారాయణ తెలిపారు. నియోజకవర్గ చరిత్రలో ఆర్యవైశ్యులకు నామినేటెడ్ పదవి లభించడం ఇదే తొలిసారి అని తెలిపారు. గత ఎన్నికల్లో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి విజయానికి కృషి చేసిన పరిటాల సత్యంకు ఈ పదవి లభించడంపై ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

పలు కార్యక్రమాల్లో ఎంఎల్ఎ కృష్ణారెడ్డి

ప్రజాశక్తి-కావలి

కావలి ఎంఎల్ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ఆదివారం రాత్రి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. దగదర్తి మండలం ఉలవపాళ్ళకు చెందిన పోలిశెట్టి శ్రీనివాసులు - హరిత దంపతుల కుమార్తె ప్రీతి రిసెప్షన్ కార్యక్రమం జమ్మలపాలెంలోని కెవిఆర్ కన్వెన్షన్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో కావలి ఎంఎల్ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. జలదంకి మండలం బ్రాహ్మణక్రాక అగ్రహారంకు చెందిన గొట్టిపాటి జస్మిత, గీతికల ఓణీల కార్యక్రమం జమ్మలపాలెంలోని ఎస్ విఆర్ కళ్యాణ మండపంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. కావలి పట్టణం పెంకుల ఫ్యాక్టరీకి చెందిన మొద్దు శ్రీనివాసులు - రమణమ్మ దంపతుల కుమార్తె సంధ్యారాణి వివాహ రిసెప్షన్ కార్యక్రమం కావలి పట్టణంలోని రామిరెడ్డి తోట కల్యాణ మండపంలో జరిగింది. ఈ కార్యక్రమంలో కావలి ఎంఎల్ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. కావలి పట్టణం చింతంవారి వీధికి చెందిన చవల ప్రసాద్ - ఉషారాణి దంపతుల కుమార్తె పోలాక్షి వివాహ రిసెప్షన్ కార్యక్రమం కావలి పట్టణంలోని బృందావనం కాలనీ కల్యాణ మండపంలో జరిగింది. కార్యక్రమంలో ఎంఎల్ఎ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, గూడూరు
E.P.No. 12/2020

సి. హెచ్. శ్రీలక్ష్మి ...వాది
Vs
1. జక్కా సురేష్ కుమార్
2. జక్కా సుభాషిణి
3. రామదేవి ...ప్రతివాదులు

టు,
జక్కా సురేష్ కుమార్, తండ్రి జక్కా సుబ్బారావు, హిందూ రైస్‌మిల్ ఓనర్, గౌట్‌రోడ్డు సెంటర్, విరంపల్లి రోడ్డు, పొదలకూరు మండలం మరియు టౌన్ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

నోటీసు

పై నెంబరు గల నోటీసు దావాలో వాదికి ప్రతివాది ప్రొనోటు బాకీ నిమిత్తము రూ. 13,75,427/- (అక్షరములో పదమూడులక్షల డెబ్బై అయిదు వేల నాలుగు వందల ఇరవై ఏడు రూపాయలు) వాదిపై కోర్టులో దావా దాఖలు చేసియున్నందున మీకేమైనా అక్షేపణలు ఉన్నయెడల తేది. 22-08-2025 దినం ఉదయం గం॥10.30 ని॥ పై కోర్టు నందు హాజరై తెలుపుకోవలసినది. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

ఇట్లు
పి. శ్యామల కుమారి,
న్యాయవాది, గూడూరు.
తిరుపతి జిల్లా, సెల్: 9492522782.

CHANGE OF NAME

I, MUTHU PARAMASIVAM (Old Name) Son of MUTHU, resident of D.No.8-32-25, Salivahanaveedhi, Gandhi Colony, Vykuntapuram, KAVALI Town, SPSR Nellore Dist. A.P. hereby declare that I have changed my Name as

DHURELU SIVA
(New Name)
Henceforth, I will be known as
DHURELU SIVA

BEFORE THE DISTRICT CONSUMER DISPUTES REDRESSAL COMMISSION II TIRUPATI
CC.No. 58 / 2025

P. Vasundhara, W/o Bandi Sekhar ...Complainant
Vs
Kalyan Multi car care Rep by its Authorized person, T.Venkata kalyan , Nellore. ...Opposite party

Notice to the opposite party

Kalyan Multi car care, Rep by its Authorized person, T.Venkata Kalyan, having its office at Beside Essar petrol Bunk, Padarupalli Road, Nellore - 524004.

Please take notice that the Complainant filed above complaint against you, under sacion 35 CPAct 2019 and case is posted to 20.08.2025 for your appearance, you shall appear on that day at 10.30 AM, if you failed to do so the case will be decided in your absence.

A. Sudarsana Babu
Advocate, Tirupati.

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
HMOP No: 148 / 2024

మారుపూడి బిందు ప్రవళ్లిక - పిటిషనర్
VS
మారుపూడి చరణ్ కుమార్ - రెస్పాండెంట్

To,
మారుపూడి చరణ్ కుమార్,
తండ్రి **శ్రీనివాసులు,** R/o గౌరవరం గ్రామం, కావలి మండలం, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా.
అయ్యా,
పై నెంబరు పిటిషన్‌లో పరిహారం కోరి పిటిషనర్ మీ మీద పిటిషన్ దాఖలు చేసియుండుట వలన మీ హాజరు నిమిత్తం పై కోర్టువారు నోటీసు పంపించినను జారీ కానందు వలన ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని పై పిటిషన్‌ను **తేది: 25-08-2025** న వాయిదా వేసియున్నారు. కావున పై తేదిన **ఉదయం గం॥ 10.30 నిముషములకు** పై కోర్టు వారి ఎదుట హాజరై మీ సంజాయిషీని స్వయంగా గానీ లేక లాయర్ ద్వారా గానీ తెలుపుకోవలసినదిగా మిమ్మల్ని ఆదేశించడమైనది. పై తేది యందు మీరు హాజరు కానియెడల మీ పరోక్షమందు పై పిటిషన్‌ను తీర్మానించెదరు.
వాయిదా తేది: 25-08-2025

//పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//
కొల్లూరు వెంకట నరసింహ రావు
డేగా సురేష్
టి.కోటయ్య
చిమట సింహాద్రి
పిటిషనర్ తరపు అడ్వకేట్స్, కందుకూరు.

In the Court of the IIIrd Addl. Junior Civil Judge : Nellore
O.S.No. 837 / 2023

Nariboina Karthik - Plaintiff
Vs
Kamalesh Rawal - Defendant

Notice to Defendant

Kamalesh Rawal,
S/o **Praveen Chand Rawal,**
Resident of 11-3-99, Sudarsanvari street, Hanuman Temple, Backside, Santhapeta, Nellore City, SPSR Nellore District.

పై నెంబరు కేసులో వాది మీమీద ప్రామిసరీ నోట్ బాకీ రాబట్టుకొనుటకు పై వారి కోర్టులో దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే4-9-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు **ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పైన తెలిపిన కోర్టులో హాజరై అక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

జి.చంద్రశేఖర్ నాయుడు, MBA, LLM
వాది తరపు అడ్వకేటు, నెల్లూరు.